నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 19 డిసెంబర్ 2023 | TUESDAY, DECEMBER 19, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 8



వర్షానికి రంగుమారిన పత్తి పంట

# దూది రైతుల దిగులు



మిగ్‌జాం తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంట

పత్తి రంగు మారడంతో కలవరపడుతున్న కర్షకులు

నల్ల మచ్చలతో రాలిపోతున్న పత్తి కాయలు

పంట దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం

ప్రభుత్వం ఆదుకోవాలని పత్తి రైతుల విజ్ఞప్తి

-మధ్య పేజీలో..

మిగ్‌జాం తుఫాను పత్తి పంటపై తీవ్ర ప్రభావం చూపింది. తెల్ల బంగారం రైతులను కోలుకోకుండా చేసింది. తుఫాను తీవ్రతతో తడిసిన దూది పంట పూర్తిగా రంగు మారింది. చెట్టుపై ఉన్న పత్తి కాయలకు మచ్చల తెగుళ్లను తెచ్చింది. చేలల్లో ఏరకుండా ఉన్న పత్తిని నీటిపాలు చేసింది. దిగుబడులపై గంపెడాశతో ఉన్న రైతులను ఆందోళనకు గురిచేసింది. పంట నాణ్యత కోల్పోవడంతో మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించడం ప్రశ్నార్థకంగా మారింది. పత్తికి రెండేళ్లుగా మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో సాగుపై ఆసక్తి పెంచుకున్న రైతులకు కన్నీళ్లను మిగిల్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత ఏడాది 1,62,100 ఎకరాల్లో పత్తి సాగు కాగా.. ఈ ఏడాది 2,02,142 ఎకరాలకు పెరిగింది. తుఫానుతో పంట దెబ్బ తిని నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

*- అశ్వారావుపేట, డిసెంబర్ 18*

# ఐదేళ్లలో పేదలందరికీ ఇళ్లు

త్వరలోనే అర్హులకు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు

సంక్రాంతి వరకు మరో నాలుగు గ్యారెంటీల అమలుకు శ్రీకారం

ఆర్థికంగా ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు అమలుచేస్తాం

గతంలో జరిగిన అవకతవకలపై విచారణ కొనసాగుతుంది

విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

8వ పేజీలో

# మల్చింగ్ మస్త్

- ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుండడంతో అన్నదాతల ఆసక్తి
- ఈ విధానం సాగుతో భూమికి, పంటకు బహుళ ప్రయోజనాలు
- వార్షిక, ద్వైవార్షిక, బహువార్షిక పంటలకు అన్నివిధాలా మేలు
- ఆసక్తి కలిగిన రైతులకు అధికారుల ప్రోత్సాహకాలు, రాయితీలు

మధ్య పేజీలో..

పంటలో కలుపు నివారణకు.. భూమిలో తేమ శాతాన్ని సంరక్షించేందుకు.. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసేందుకు జిల్లా రైతులు మల్చింగ్ విధానాన్ని ఎంచుకున్నారు. కొన్నేళ్లుగా కూరగాయలు, పండ్లు, మిర్చి తదితర పంటల సాగులో ఈ విధానాన్ని అవలంబిస్తున్న రైతులు అనేక ప్రయోజనాలు పొందుతున్నారు. సాగు ఖర్చు కూడా 40 శాతం వరకు తగ్గుతుండడం.. ఆసక్తి కలిగిన రైతులకు ఉద్యాన శాఖ అధికారులు ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తుండడంతో ఏటేటా ఈ విధానంపై మక్కువ చూపుతున్నారు.

*– ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 18*



మల్చింగ్ విధానంలో సాగవుతున్న మిర్చి పంట

పరశురాముడి అవతారంలో దర్శనమిస్తున్న భద్రాద్రి రామయ్య



# పరశురాముడిగా..

- ఆరో రోజు పూజలందుకున్న భద్రాద్రి రామయ్య
- అంగరంగ వైభవంగా అధ్యయనోత్సవాలు
- గోదావరి తీరాన భక్తిశ్రద్ధలతో హారతులు
- స్వామివారి దర్శనంతో పరవశించిన భక్తజనం

-మధ్య పేజీలో..